



# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

❖ పత్రం, పుష్పం ఫలం తోయం , యోమే భక్త్యా ప్రయచ్ఛతి

తదహం భక్త్యు ప్రహృతమస్నామి ప్రయతాత్మనః ( భగవద్గీత )

సామాన్యమైన అర్థం ఏమిటంటే :-

భగవంతునికి **ఒక్క** పత్రం, **ఒక్క** పుష్పం, **ఒక్క** ఫలం,

కొంచెం జలం పూజ చేయడానికి చాలు.

టన్నులు టన్నులు అవసరం లేదు.

కానీ అంతరార్థం ఏమిటంటే అంతఃకరణాలైన మనస్సు, బుద్ధి, చిత్తం,

అహంకారం మాత్రమే భగవంతుడు సమర్పించమన్నాడు.

➡ పత్రం --మనస్సు -- చంచలం .

➡ పుష్పం -- బుద్ధి -- వికసించడం .

➡ఫలం -- అహంకారం -- నారికేళం రెండు ముక్కలవడం .

➡ తోయం -- చిత్తం -- నిర్మలం.

అవి ధ్యానం వల్లనే సాధ్యం.

◆ ధ్యానంలో 'మనస్సు' యొక్క చంచలత్వం పోతుంది.

◆ అప్పుడు లభించే ప్రాణశక్తి వల్ల 'బుద్ధి' వికసిస్తుంది.

◆ అప్పుడు లోపల ఉన్న చెత్త ఆలోచనలు అన్నీ పోయి 'చిత్తం' నిర్మలమవుతుంది.

◆ దానివల్ల నేను అనే 'అహంకారం' తొలగిపోతుంది.

అప్పుడే లోకానికి మేలు చేస్తాడు. అటువంటి వాడే ఆయనకు ప్రీతి పాత్రులు అవుతారు.